ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ

దరఖాస్తునుల స్వీకరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 14, (ప్రభాతవార్త) : ప్రజావాణిలో సమర్పించిన ధరఖాస్తులను వెంటనే పరిష్కారించాలని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... ప్రజావాణిలో ధరఖాస్తు చేస్తే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందనే నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వచ్చి త మ సమస్యలను ఫిర్యాదు రూపంలో ఇస్తారని, ప్రజావాణి ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కారించాలని, తిరస్కరించిన పక్షంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలు పుతూ అర్జిదారునికి అందజేయాలని సూచించారు. శాఖల వారిగా వచ్చిన అర్జీలను సంబంధిత అధికా రులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి ద్వార వివిధ సమస్యలపై మొత్తం 120 ధరఖాస్తులు రావడం జరిగిందని కార్యాలయం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్‌గా రాహుల్‌శర్మ

వికారాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త: జిల్లా అదనపు కలెక్టర్‌గా రాహుల్‌శర్మ సోమవారం బాధ్య తలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిఖిలను మర్యాద పూర్వకంగా కలిసి, పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో అమలుపరుస్తున్న అభివృద్ధి ప లపై ప్రత్యేక దృష్టి సారించి, వీటి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

రాజీవ్ స్వగృహ ఓపెన్ స్థలం పారదర్శకంగా వేలం
-జిల్లా కలెక్టర్ నిఖిల

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఆర్డిఓ కార్యాలయంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారంలో గల రాజీవ్ స్వగృహ ఓపెన్ స్థలం 3.5 ఎకరాలకు పారదర్శకంగా బహిరంగ వేలం వేసి విక్రహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిఖిల తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన జాయ్ వెంచర్స్ వారు అత్యధికంగా ఎకరానికి ఒక కోటి ఆరు లక్షల రూపాయలకు పాట పాడి ఇట్టి స్థలాన్ని చేజిక్కించుకున్నారని తెలియజేశారు. బహిరంగ వేలంలో మొత్తం 40మంది ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. అనంతరం స్థలాన్ని చేజిక్కించుకున్న జాయ్ వెం చర్స్ వారికి జిల్లా కలెక్టర్ నిఖిల జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మాలు ధ్రువ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ విజయకుమారి, రాజీవ్ స్వగృహ జనరల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టు సాగులో రైతులు అధిక లాభాలు పొందేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ నిఖిల

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పట్టుసాగులో రైతులు అధిక లాభాలు పొందేలా చర్యలు తీసుకోవాల ని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మూడు రోజుల పాటు నవంబర్ 14 నుండి 16 వరకు నిర్వహించే ఉద్యానవన మరి యు పట్టు పరిశ్రమ రైతు అవగాహన సదస్సు ,రైతు నైపుణ్య అభి వృద్ధి శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిఖిల ముఖ్యఅతిథిగా విచ్చే సి జ్యోతి ప్రజ్వల గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో పట్టు పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు రైతులలో పట్టు సాగుపై పూర్తి అవగాహన కల్పిస్తూ రైతులు ఆర్థికం గా ఎదిగేందుకు సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. పట్టు సాగు చేసుకునేందుకు రైతులను పెద్ద మొత్తంలో ప్రోత్స హించాలని ఆమె అన్నారు. ఎప్పటికి ఒకే రకమైన పంటలు కాకుండా ప్రత్యామ్నా య పంటల వైపు దృష్టి సారించేలా చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టుపరిశ్రమకు ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నాయ ని, రైతులకు పట్టు సాగుకు అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

పట్టు సాగు ఒక ఎకరానికి సుమారు రెండు లక్షల వరకు సంపాదిం చే అవకాశం ఉన్నందున రైతుల్లో బలమైన నమ్మకాన్ని కల్పించేం దుకు అధికారులు కృషి చేయాలన్నారు. గతంలో పట్టు సాగు చేసిన రైతులు ఇప్పుడు శిక్షణ పొందుతున్న రైతులకు ప్రోత్సాకులుగా ఉం టూ పని చేయాలని కలెక్టర్ సూచించారు. శిక్షణలో పాల్గొంటున్న రైతులు ఇటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. శిక్షణ పొందుతున్న రైతులు భవిష్యత్తులో ఇతరులకు పూర్తి అవగాహనతో శిక్షణలు ఇచ్చేలా తయారు కావాలని ఆమె తెలి పారు. జిల్లాలో రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వారిలో నైపు ణ్యాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన శిక్షణ తరగతులు నిర్వ హించేందుకు ప్రోత్సహిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రాంతీయ పట్టు సాధన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...రాష్ట్రంలో చిన్న సన్నకారు రైతులు ఎక్కువ

గా ఉన్నారని వారిని గుర్తించి పట్టు సాగుకై ప్రోత్సహిస్తున్నట్లు తెలి పారు. గతంలో మార్కెట్ సదుపాయం లేనందున రైతులు ముం దుకు రాలేకపోయారని ఇప్పుడు రైతులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మార్కెట్‌ను అందుబాటులోకి తేవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి డి. చక్రపాణి, పట్టు పరిశ్రమల సహాయ సంచాలకు ఎ. మల్లి కార్జున్ ,శాస్త్రవేత్తలు డాక్టర్ రాజాదురై, డాక్టర్ వినోద్ కుమార్, యా దవ్ డాక్టర్ మాధూరి, పట్టు పరిశ్రమల ఉప సంచాలకులు సుధా కర్, సహాయ సంచాలకులు మురళీకృష్ణ, రవి ప్రసాద్‌లతో పాటు రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి కృషి

-రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి
-జగ్గంగూడకాలనీ-కొల్తూర్ గ్రామాల కల్వర్టు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన
-ఆర్‌అండ్‌బి నిధులు 2కోట్ల50లక్షల రూపాయలు మంజూరు

శామీర్‌పేట, నవంబరు 14, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ కాలనీ-కొల్తూర్ గ్రామాల మధ్యగల కల్వర్టు వద్ద ఆర్ అండ్‌బి నిధులు 2కోట్ల50లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణంకు మంత్రి విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ వర్షాలు కురిసి చెరువు, కుంటలు నిండిన సమయంలో కల్వర్టు

జగ్గంగూడకాలనీ-కొల్తూర్ గ్రామాల మధ్య గల కల్వర్టు వద్ద బ్రిడ్జి నిర్మాణంకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి.వి.హరికమురళీగౌడ్, సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, తదితరులు

వద్ద ఇబ్బంది ఏర్పడి వాహనాల, ప్రజల రాకపోకలకు ఇబ్బందిగ ఉందని గుర్తించి ఈ కల్వర్టు వద్ద బిడ్జి నిర్మా ణంకు ఆర్‌అండ్‌బి శాఖ నిధులు 2కోట్ల50లక్షల రూపా యలతో నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలి పారు. తెలంగాణ వ్యాప్తంగ కురిసిన వర్షాలతో రోడ్లను, కల్వర్టులను, మరమ్మతు పనులు, నిర్మాణ పనులు చేపట్టటం జరుగుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో, మున్సిపాల్టీలలో పలు అబి వృద్ధి పనులు ముమ్మరంగ జరుగుతున్నట్లు తెలిపారు. రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు చేయటానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు, రైతుల కు 72గంటల్లో రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమ చేయటం జరుగుతుందన్నారు. 40మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రానున్నట్లు, ఇప్పటికే వరిధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. త్వరలోనే రెండవ విడత దళిత బంధు పథకం పంపిణీ ప్రారంభం అవుతుందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పాత ఇళ్లు కూలిన వాటికి ప్రభు త్వం 3లక్షల రూపాయలు అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృ ద్ధికి ప్రాధాన్యతను ఇస్తుందని మంత్రి మల్లారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హరికమురళీగౌడ్, జగ్గంగూడ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపసర్పంచు బుద్ధి శ్రీనివాస్, డిసిఎం ఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, గ్రామాల సర్పంచులు ఎన్. శిల్పయాదగిరి, వంగ హరిమోహన్‌రెడ్డి, ధార భాస్కర్, శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కంటం కృ ష్ణారెడ్డి, పలువురు ఆర్‌అండ్‌బి అధికారులు, మూడుచిం తలపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ వంగ పెంటారెడ్డి, పార్టీ నాయ కులు శ్రీనివాస్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎన్.విష్ణు గౌడ్, రవీందర్‌రెడ్డి, నాగరాజు, కె.బిక్షపతి, పలువురు వార్డుసభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మంబాపూర్ శివారులో చిరుత పులి సంచారం !
-భయందోళనలకు గురవుతున్న ఆయా గ్రామాల ప్రజలు

పెద్దేముల్, నవంబరు 14, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ శివారు ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తు న్నట్లు పుకార్లు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతు న్నారు. సోమవారం ఉదయం కొందరు యువకులు మంబాపూర్ శివారులోని అటు గా వెళుతుండగా అంగడి గుండు వద్ద పులి కనబడినట్లు చెబుతున్నారు. చిరుత పులి సంచరించిందని కొందరు, పెద్ద పులి సంచరించిందని మరి కొందరు చెబు తుండటంతో ఆ మాటా ఆ నోటా ఈ నోటా పాకడంతో మంబాపూర్ పరిసరాల గ్రామాలైన ఖానాపూర్, కందనెల్లి, రుక్మాపూర్, రెగొండి. దుగ్గాపూర్ గ్రామాల ప్రజ లు భయాందోళనలకు గురవుతున్నారు. ఎక్కడ విన్న ఎవరి నోట విన్న పులి సం చరిస్తుందని చెప్పడంతో పోలాల వద్ద పనిచేసే కూలీలు, వ్యవసాయదారులు ఇళ్ళ కు పరుగులు తీశారు. ప్రస్తుతం పత్తి వేరడం(తీయడం)తో పాటు వరి పంట కోత లు ప్రారంభం కావడంతో పోలాల వద్దకు తప్పనిసరిగా రైతులు, కూలీలు వెళ్ళ వలసిన పరిస్థితి ఏర్పడింది కాని, పులి సంచరిస్తుందని తెలియడంతో రైతులు, కూ లీలు పోలాలకు వెళ్ళడానికి జంకుతున్నారు. మంబాపూర్ శివారులో పులి సంచ రిస్తుందని అటవీశాఖ డిప్యూటి రేంజ్ అధికారి జగన్‌ను వివరణ కోరగా తనకు ఎటువంటి సమాచారం రాలేదని, పెద్ద పులులు ఆదిలాబాద్, శ్రీశైలం తదితర పెద్ద పెద్ద అడవిలలో మాత్రమే ఉంటాయని అన్నారు. ఇంత దూరము పెద్ద పులు లు వచ్చె ప్రసక్తేలేదని, అయితే ఇటివల పరిగి ప్రాంతంలో చిరుత సంచరించిందని, అది ఇక్కడ వస్తే వచ్చి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తంచేశారు. ఇక్కడ కనబడింది చిరుతనా లేదా ఐణా నా ఆనవాళ్ళు చూసి గుర్తించవలసి ఉంటుందని వివరించారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు
- హాజరైన వీర్లపల్లి శంకర్

చిన్నారులకు నోటుబుక్స్ అందజేస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు

షాద్‌నగర్, నవంబర్ 14, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ పట్టణ పరిధిలోని పద్మా వతి కాలనీలో బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కొంత మంది విద్యా ర్థులకు నోటుబుక్స్, పెన్సిళ్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ బాలల దినోత్సవ వేడుకలను వైభవం గా జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి చిన్నారి అభివృద్ధి చెందాలని, ఉన్నత స్థానాలల్లో నిలవాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రె స్ నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షుడు ఖదీర్, ముబారక్, శ్రీధర్, చెట్ల రమేష్, కాలనీవాసులు వెంకటేష్, బజ్జీల రాజు, రాయికల్ శ్రీనివాస్, సుదర్శన్, గంగముని సత్తయ్య, గోపినాయక్, ఆశోక్, మంకాల శ్రీశైలం పాల్గొన్నారు.

మా భూమి మాకు రిజిస్ట్రేషన్ చేయాలంటూ ధర్నా

**బొంరాస్‌పేట్, నవంబర్14, ప్రభాతవార్త ఃఃః

నేటి బాలలే రేపటి పౌరులు : విజయలక్ష్మి

నాగారం నవంబర్ 14,ప్రభాతవార్త :
నేటి బాలలే రేపటి తన భారత పౌరులని సంఘ సేవా కర్త కాంశెట్టి శివ కుమార్ అన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని లలిత ఫీలింగ్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ డీలర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల చిన్నారులకు పెన్సిల్స్,సెస్సెన్స్, చాక్లెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..చిన్నారులు శ్రద్ధతో చదువుకొని ఉన్నతమైన స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెట్రోల్ పంప్ మేనేజర్ నర్సింహా,యాజమాన్యం పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

ఘట్‌కేసర్ సొసైటీ ఆవరణలో జెండావిష్కరణ చేసిన చైర్మన్ రాంరెడ్డి

ఘట్‌కేసర్, నవంబర్ 14, ప్రభాతవార్త:
సొసైటీ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేస్తుందని ఘట్‌కేసర్ రైతుసేవాసహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. సహకార సంఘం ఆవరణలో సోమవారం ఆయన సహకార పతాకాన్ని ఎగుర వేసి సహకార గీతాన్ని అలపించారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి 69వ జాతీయ సహకార వారోత్సవాలను ప్రారంభించారు. రైతులకు ఋణాల పంపిణీయే కాకుండా విత్తనాలు, ఎరువులు సొసైటీలో అందుబాటులో ఉంచామని తెలిపారు. సహకార చట్టం ప్రకారం సొసైటీ నిర్వహణ, ఋణాల అందజేత, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చైర్మన్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఎండి కరుణాకర్, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ రత్న ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

రోటర్‌డ్యామ్‌లో ఘనంగా బాలల దినోత్సవం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పర్వతారోహిణి అన్వితారెడ్డి

ఘట్‌కేసర్, నవంబర్ 14, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ విజయపురికాలనీలోని రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరం, మౌంట్‌మనస్లు శిఖరాలను చేరుకొన్న భారతదేశ తొలి మహిళగా రికార్డ్ సాధించిన పర్వతారోహిణి పడమటి అన్వితారెడ్డి విచ్చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతికి కార్యక్రమాలను ఆమె తిలకించి అభినందించారు. సహపాఠ్య కార్యక్రమాల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు అన్వితారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను క్రమశిక్షణ, పట్టుదలతో నెరవేర్చుకోవాలని ఆమె పేర్కొన్నారు. పర్వతారోహణకు సంబంధించిన ప్రశ్నలు విద్యార్థులు ఆమెను అడుగగా ఉత్సాహంగా సహనంతో పిల్లల సందేహాలను నివృతి చేశారు. ఈసందర్భంగా అన్వితారెడ్డిని పాఠశాల యాజమాన్యం శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ శ్వేతారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రూపారెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

విద్యపై శ్రద్ధ చూపి కష్టపడితే ఉత్తమ ఫలితాలు

-మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీపీ

శ్రీనిధి విశ్వవిద్యాలయంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ మహేశ్‌భగవత్

ఘట్‌కేసర్, నవంబర్ 14, ప్రభాతవార్త:
విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాచకొండ పోలీస్ కమీషనర్ మహేశ్‌భగవత్ అన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీనిధి విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సీపీ సూచించారు. డ్రగ్స్, అక్రమ రావాణా, ఇతర చట్టవ్యతరేక కార్యకలాపాలపై డయల్ 100, రాచకొండ వాట్సప్ నెం: 9490617111 కు సమాచారం ఇస్తే ఐదారు నిముషాల్లో పోలీసులు చేరుకుంటారని తెలిపారు. విద్యతో పాటు పోటీపరీక్షలపై దృష్టి పెట్టాలని, శ్రీనిధి క్యాంపస్‌లో 2016-17లో యుపిఎస్‌సీ పరీక్షలపై అవగాహన కల్పించించేందుకు క్లబ్ ప్రారంభించినట్లు తెలిపారు. కళాశాల బయట విద్యార్థులకు పలు రకాల ఆటంకాలు వస్తాయని వాటిని ధైర్యం ఎదుర్కొని చెడువ్యసనాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. డ్రగ్స్, మద్యం మాన్పించేందుకు రాచకొండ పోలీసులు యువత భవిష్యత్ దెబ్బకుండా 'నయసవేరా' కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమ నైపుణ్యతను అభివృద్ధి చేసుకోవడానికి విద్యార్థులు కృషి చేయాలని సీపీ సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీనిధి యూనివర్సిటీ అధ్యక్షులు కె.అభిజిత్‌రావు, చాన్సలర్ నర్సింహ్మారెడ్డి, రిజిస్ట్రార్ చంద్రశేఖర్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాండూరు పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బాలల దినోత్సవం సందర ఖంగా నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థులకు పతకాలు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్14 ప్రభాతవార్త:
యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం రెండవ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌ను మాస్టర్ కేశవరెడ్డి షోటోకాన్ కరాటే అకాడమీ వాళ్లు నిర్వహించినట్లు రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే పోటీలకు భూటాన్, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఉజ్బెకిస్తాన్ దేశాలనుంచి 3500 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. కరాటే పోటీలను దినకర్, రియాజ్, విద్యాసాగర్ మాస్టర్స్ మెంటర్స్ గా ఉన్నారని తెలిపారు. మెదక్ పట్టణం నుండి సుమారు 60 మంది పాల్గొని వివిధ కేటగిరీల్లో పతకాలు సాధించినట్లు చెప్పారు. పతకాలు సాధించిన విద్యార్థులు.. బాలికల కటాస్ విభాగంలో సిరి, వైష్ణవి (గోల్డ్), ఐశ్వర్య, హన్విత (సిల్వర్), యుక్త, స్రిక్షి, నిజగ్న, స్త్రీనిథ్య, సహస్ర, ఝాన్సీ, సాహిత్య, సోనాక్షి(బ్రాన్జ్), బాలుర కటాస్ విభాగంలో సోఫోయాన్, గణేష్, అక్షిత్, ప్రణయ్, శాంతి కుమార్ (గోల్డ్), ఆవిష్, మాన్విక్, ప్రణయ్ వర్ధన్, స్రిరజ్ రెడ్డి, ఆధిత్య (సిల్వర్), ప్రణయ్ చారి, హరిచరణ్, న్యూథన్, దేవకుమార్,గౌతమ్, నిక్షిథ్, వంశీ(బ్రాన్జ్), బాయ్స్ కమిటీ విభాగం ప్రణయ్, వర్ధన్‌రాజ్, సూరజ్, అబ్దుల(గోల్డ్), అఖిల్ (సిల్వర్) లు పతకాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నవీన్, రాకేష్, మాస్టర్‌లు పాల్గొన్నారు.

పతకాలతో విద్యార్థులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పరిశీలిస్తున్న భీమయ్య

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా అభివృద్ధి అధికారి భీమయ్య

నర్సాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా అభివృద్ధి అధికారి బీమయ్య సందర్శించారు. నర్సాపూర్ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం రెడ్డిపల్లి, మహ్మదాబాద్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు ప్రక్రియను, టాబ్లెట్ ఎంట్రీ విదానాన్ని నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు నిర్వాహకు లకు సలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ధాన్యం కొనుగోలులో నిర్వహణ చేస్తున్న కమిటీ పనితీరును చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అభివృద్ధి అధికారి భీమయ్యతో పాటు మండల ఏపిఎం మార్గం గౌరిశంకర్, సిసిలు ప్రవీణ, రవీందర్, అకౌంటెంట్ కొండి మల్లేషం, మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత, కార్యదర్శి గీత, సిఎ లు మంగ, మహేశ్వరి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

16న సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జిల్లా బాలుర జట్టు ఎంపిక

నర్సాపూర్, నవంబర్ 14 : ఈ నెల 16న మెదక్ జిల్లా బాలుర సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్టును ఎంపిక చేయడం జరుగుతుందని మెదక్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేసన్ అధ్యక్షులు కొడిప్యాక నారాయణగుప్త తెలిపారు. సోమవారం నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపిక కోసం అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో పోటీలు నిర్వహించి అందులో రాణించిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హత గల క్రీడాకారులు ఈనెల 16 ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డును తీసుకొని క్రీడా మైదానానికి రావాలని ఆయన సూచించారు. ఎంపికైన జట్టు ఈనెల 19 నుండి 20 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో మెదక్ జిల్లా తరపున పోటీల్లో పాల్గొని ఆడనున్నారని ఆయన తెలిపారు.

వివేకానంద విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త : వివేకానంద విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థిని, విద్యార్థులు చురుకుగా పాల్గొని వివిద రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఉపన్యాసాలు ఇవ్వటం, పాటలు పాడ డం, నృత్య ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు యోగా విన్యాసాలు, పిరమిడ్ ప్రదర్శనలు చేస్తూ అలరించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ వేడుక లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. రామ్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎం. రవీందర్, రాంప్రసాద్, ఏగొండ, అరుణదేవి, హర్ష, శేఖర్, భరత్, స్వాతిలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త : పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం నాడు అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మెన్ బాదె చంద్రం సహకార పతాకాన్ని (ఏడు రంగులు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు అందుబాటులో ఉంటామని అన్నారు. సంఘం ద్వారా అన్ని రకాలుగా రైతులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు పోచమ్మల ఐలయ్య, దేవుని నర్సింలు, సుధాకర్‌రెడ్డి, సీఈవో పుట్టి నర్సింలు (గజ్జెల్), సెక్రటరీ శ్రీనివాస్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీపీ

నిజాంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు పరిశీలించారు. ఈ సందర్భఒంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని, ప్రభత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాగరిక, ఉపాధ్యాయులు కనకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై దాడులు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలి

దుబ్బాక, నవంబర్ 14, ప్రభాతవార్త:
నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల క్షేమం కోరి పనిచేసే మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అభివృద్ధి పనుల్లో భాగంగా ఆదివారం మానకోండూర్‌లో తొలిపొద్దు కార్యక్రమంలో పాల్గొని బెజ్జంకి వెలుతున్న క్రమంలో నియోజకవర్గంలో గన్నేరువారం మండలంలోని గుండ్లపల్లి వద్ద ఎమ్మెల్యే బాలకిషన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మక్బుల్ హుస్సెన్, దళిత కార్మిక సమఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆస ముత్య, నాయకులు ఇస్తారిగల్ల ఎల్లం, ఎండి సలీం, ఎండి నవాబ్, మద్దికుంట రాజులు కలసి సోమవారం దుబ్బాక పట్టణంలో దుబ్బాక ఎస్ఐ మహేదర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేపై దాడి జరపడం సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యేపై దాడిజరిగిందంటే అది ప్రజాస్వామ్యంపై దాడి జరిగినట్లే అన్నారు. ఎమ్మెల్యేపై దాడి జరిపిన వారిని పట్టపరంగా శిక్షించాలని మైనార్టీ, దళిత సంఘాలు డిమాండ్ చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విధ్యాధికారి రమేశ్ తదితరులు

తొలిమెట్టు ప్రకారం విద్యా భోదన చేయాలి : డిఇవో

నర్సాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త: ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో తొలిమెట్టు ప్రకారం విద్యా భోదన చేయాలని జిల్లా విధ్యాధికారి రమేశ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి పాఠశాలను సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు పర్యవేక్షణలో భాగంగా రమేశ్, జిల్లా సెక్టోరియల్ అధికారి సుభాష్, నోడల్ అధికారి చంద్రశేఖర్‌తో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీంచారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల ప్రణాళిక, సమయపాలన, భోదనా పద్ధతులను, అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ విదానంతో బోధిస్తున్నారా లేదా అన్న విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ నోడల్ అధికారి శ్రీనివాస్, నర్సాపూర్ సిఆర్‌పి నర్సింహాచారి, ఉపాధ్యాయులు వసంత, గీత, కరుణశ్రీ పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనులను ప్రారంభించిన ఎంఇవో

కొల్చారం, నవంబర్ 14 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జెడ్పీజీహెచ్ ఎస్ పాఠశాలలో మన ఊరు-మన బడి కింద చేపట్టిన పనులను మండల విద్యాధికారి నీలకంఠం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

నిజాంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం రోజున గ్రామ సర్పంచ్ చప్పెట నర్సింహారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ మేరకు గ్రామానికి చెందిన కాకి మల్లేశంకు 20 వేల రూపాయలు, సంగోళ్ల రేవతికి 26 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుకు సహకరించిన మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్‌లకు వారు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, వార్డు సభ్యులు బొమ్మన కిష్టయ్య, రామాంజనేయ గౌడ్, బొమ్మెన స్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు చికిత్సలు పాటించడం ముఖ్యం

నాగారం నవంబర్14,ప్రభాతవార్త : భారతదేశంలో 77 మిలియన్లకు పైగా ప్రజలు మధుమేహంతో జీవిస్తున్నారు.మరియు సుమారు 18శాతం మంది మధుమేహులు డయాబెటిక్ రెటినోపతి (డిఆర్)తో బాధపడుతున్నారని అంచనా.ఈ గణాంకాలు ఇంతగా భయపెట్టేలా ఉన్నప్పటికి డయాబెటిక్ రెటినోపతి వంటి డయాబెటిస్ యొక్క తీవ్రమైన మరియు సరిదిద్దుకోలేని పరిణామాల గురించి అవగాహన తక్కువగానే ఉంటోంది డిఆర్ అనేది పని చేయగలిగిన పెద్దవారిలో (20-65 ఏళ్లు) దృష్టి లోపానికి ప్రధాన కారణంగా ఉంటోందిమరీ ముఖ్యంగా మధుమేహుల్లో,పెద్ద వారిలో రొటిన్ ఐ స్క్రీనింగ్ అనేది సకాలంలో వ్యాధిని గుర్తించేందుకు,వ్యాధిని నిర్వహించుకునేందుకు ఎంతో ముఖ్యమైంది.ఈ సందర్భంగా విట్రియోరెటినల్ సొసైటి ఆఫ్ ఇండి యా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజా నారాయణన్ మాట్లాడుతూ...డయాబె టిక్ రెటినోపతి గురించి తెలిసిన తరువాత రోగులు భౌతిక దూరం నిబంధనల నేపథ్యంలో రోగులు చెకప్స్ కోసం అసుపత్రులకు వెళ్లడం మానేశారు.అది పేషంట్ల నుంచి ఫాలోఅప్ లేకపోవడానికి దారి తీసింది.నేడు యువ మధు మేహ రోగులు తమ షుగర్ లెవల్స్‌ను నియంత్రించుకోవడాన్ని ముమ్మరం చేయాలి.కళ్లకు సంబంధించి ఎలాంటి లక్షణాలు లేనప్పటికి ఏడాదికొసారి రెటి నా చెకప్ చేయించుకోవాలి అని అన్నారు.

నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలు

-యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దర్జి రాజు

కొల్చారం, నవంబర్ 14 ప్రభాతవార్త: యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దర్జి రాజు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం, భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ జయంతి సందర్భంగా సంగాయిపేట ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ పాఠశాలల్లో పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దర్జి రాజు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు భాగ్యరేఖ, అంగన్వాడీ టీచర్లు హైమావతి, లింగమణి, స్వరూప, యాదగిరి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలల శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం కృషి : జడ్‌పిటిసి

శివ్వంపేట, నవంబర్14 ప్రభాతవార్త: బాలల శ్రేయస్సే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పిల్లలు రేపటి భారత నిర్మాతలని ఆయన కొనియా డారు. చిన్నారులందరికీ ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచి పి. శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచి స్రవంతి నవీన్ కుమార్‌గుప్త, ఉప సర్పంచి ఆర్. పద్మావెంకటేష్, నాయకులు వంజరి కొండల్, పోచాగౌడ్, గౌరిశంకర్, ముద్దగల్ల రాజు, ఉన్నారు.

సబ్ జైలులో అవగాహన కార్యక్రమం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 14 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని సబ్ జైల్‌లో సోమవారం మెదక్ పోలీస్ శాఖ షీ టీమ్ సిబ్బంది విజయ్, గంగమణిల ఆధ్వర్యంలో మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు, మైనర్ బాలికలపై లైంగిక నేరాలు చట్టరీత్యా తీసుకోబడే చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు పర్యవేక్షణాధికారి సుధాకర్‌రెడ్డి, హెడ్ వార్డర్ రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల స్వీకరణ...పరిష్కార దిశగా చర్యలు

మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త:
రామాయంపేట మున్సిపాలిటీలో చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గం చేపట్టిన ప్రతి సోమవారం-ఒక వార్డు పర్యటన కార్యక్రమం మూడవ సోమవారం కొనసాగింది. పాలకవర్గం 8వ వార్డులో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అధికారులు నోట్ చేసుకుంటూ, అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని శాఖల వారిగా చైర్మెన్ జితేందర్‌గౌడ్ ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పూర్తి స్థాయిలో తీరుస్తామని చైర్మెన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రజలనుండి ఆసరా పెన్షన్ దరఖాస్తులు స్వీకరించారు. పట్టణంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో పనితీరు మెరుగు పరుచటానికిగాను సత్వర చర్యలు చేపడతామన్నారు. మున్సిపాలిటీకి మంజూరు కాబడిన నిధులను బట్టి ఏసమస్య అత్యవసరమో, ఏసమస్య తర్వాత చేయాలో పాలకవర్గం అందరి సమక్షంలోనే చర్చించి, నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అధికారుల సలహాలతో ఒక క్రమ పద్ధతిలో సమస్యలన్నింటిని పూర్తిచేస్తామన్నారు. అందుకు అన్ని వార్డుల కౌన్సిలర్‌లతో పాటు, పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కమిషనర్ ఉమాదేవి, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, దేమె యాదగిరి, గజవాడ నాగరాజు, చిలుక గాంగాధర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, నాయకులు దేవుని రాజు, చింతల యాదగిరి, సరాఫ్ శ్యామ్, మల్యాల కిషన్, ఐరేని పృథ్వీరాజ్‌గౌడ్ (బాలు), కన్నాపురం కృష్ణాగౌడ్, ఎస్‌కె. అహ్మద్, ఎర్రం అంజనేయులు, బొందుగుల రాజు, నవాత్ మహేష్, తో పాటు మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్‌లు, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మారుతన్న జీవనశైలిపై అవగాహన కల్గి ఉండాలి

మధుమేహ శిభిరాన్ని ప్రారంభిస్తున్న ఫార్మ డీన్ వసుధభక్షి

ఘట్‌కేసర్, నవంబర్ 14, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో మధుమేహ శిభిరం నిర్వహించారు. ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-1, విమ్టా క్లినికల్ డయాగ్నోస్టిక్ సహకారంతో నిర్వహించిన శిభిరాన్ని ఏయూ ఫార్మా డీన్ డాక్టర్ వసుధభక్షి విచ్చేసి షుగర్ పరీక్ష చేసుకొని ప్రారంభించారు. నేటి రోజుల్లో క్రమం తప్పకుండా మధుమేహ పరీక్షలు చేయించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశ, యూనిట్-1 అధికారి పి.నవీన్, ఫార్మసీ విభాగం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బాబాశంకర్, శిరీష, ఏయూ హెకచ్ఆర్ రజిని, విమ్టా డయాగ్నోస్టిక్ సేల్స్ మేనేజర్ వివేక్, ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు సింధు, శాంత, అశ్విత, రిషిత, సాత్విక, రమయ , రఘునాధ్, డేనియల్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

వెల్దుర్తి, నవంబర్ 14 ప్రభాతవార్త: ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నేటిబాలలే రేపటి పౌరులు అంటూ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట మండలంలో...

మెదక్, నవంబర్ 14, ప్రభాతవార్త: చిన్నశంకరంపేటతో పాటు శాలిపేట, గజగట్లపల్లి, కామారం, తదితర గ్రామాలలోని పాఠశాలలో విద్యార్థులు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చెన్నాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బండారు ప్ర

రాంపూర్ గ్రామంలో గ్రామసభ

తలకొండపల్లి నవంబర్14,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.ఇందులో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా వస్తున్న ఉచిత పథకాలను గ్రామ రైతులు ,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి వివరించారు.అదేవిధంగా గ్రామ అభివృద్ధి ,సమస్యల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,టిఎ తాన్నయ్య,సెక్రటరీ రమేష్,మాజీ సర్పంచ్ యాదయ్య,ఫీల్డసిస్టెంట్ నర్సింహా,వార్డు సభ్యులు రంగారెడ్డి,కృష్ణ,ఆంజనేయులు,టిఆర్ఎస్ అధ్యక్షుడు హరి మోహన్ రెడ్డి,నాయకులు హరి మోహన్రెడ్డి, ఆంజనేయులు, దేవాలయ చైర్మన్ నర్సింహాలు,ఆలయ చైర్మన్ శ్రీశైలం,ఆదర్శ యూత్ సభ్యులు సుదర్శన్ రెడ్డి,శ్రవణ్ రెడ్డి,మల్లేష్,ప్రవీణ్, వినోద్,శివ, తదితరులు పాల్గొన్నారు.

హోమ్‌ల్యాండ్ వెంచర్‌లో తాటి చెట్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకుంటాం

-ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 14 , ప్రభాతవార్త:
హోమ్‌ల్యాండ్ వెంచర్‌లో తాటి చెట్లు కూల్చిన వారిపై రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం మండల కోంగరకలాన్ గ్రామ పరిధిలోని ఔటర్ రింగ్‌రోడ్డు పక్కన ఉన్న హోమ్‌ల్యాండ్ వెంచర్లో రెండు తాటి చెట్లు నరికారని ఈ నెల శుక్రవారం వార్త దినపత్రికలో కథనం ప్రచురితమైయ్యింది.దీనిపై ఎక్సైజ్ అధికారులు రెండు రోజులవరకు స్పందించకపోవడంలో మరల నిద్రమత్తులో ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ శాఖ అధికారులు అనే కథనం సోమవవారం ప్రచురితమైయ్యింది.ఈ కథనంపై ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి స్పందించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమ్‌ల్యాండ్ వెంచర్లో తాటి చెట్లు నరికిన వారిపై రెండు రోజుల్లో విచారణ జరిపి చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.తాటి చెట్లు నరికితే ఎంతటి వారైన ఉపేక్షించేదిలేదని వారిపై కేసులు నమోదు చేస్తామని వారికి మూడు నెలలు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

పాఠశాలకు మెటిరియల్‌ను అందజేస్తున్న యునైటెడ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వాహకులు

షాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త :
దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని రుద్రారం సర్పంచ్ బండ స్వర్ణలతసతీష్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారు సైన్స్, మ్యాథ్స్ భోదనోపాకరణ కిట్లు పాఠశాలకు అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు ఇచ్చిన కిట్ల వల్ల పిల్లలకు సృజనాత్మకత వెలికి తీయడానికి దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ నిరా ్వహకులు శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు దివ్య, సీఆర్పీ యాదయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

శంకర్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :
శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కడిగారి రాజశేఖర్‌రెడ్డి విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు భోజన వసతి కూడా కల్పించారు. ఈకార్యక్రమంలో గోవర్ధన్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెటూర్లపైన విషం కక్కుతున్న ఫార్మా కంపెనీలు

రోడ్డు పక్కన వ్యర్థాలు

శంకర్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :
పర్వేద గ్రామ శివారులో ఆదివారం మధ్యరాత్రి ఎక్కడినుండో ఫార్మాకంపెనీల నుండి వెలువడిన వ్యర్థాలను పల్లెటూర్లలో పారవేస్తున్నారు. అవి పశువులు తిని అనేక రోగాలకు దారితిస్తున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలి

-సోమల జంగిరెడ్డి

నాగారం నవంబర్14,ప్రభాతవార్త :
విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సెరినిటి పాఠశాల కరస్పాండెంట్ సోముల జంగిరెడ్డి అన్నారు.బాలల దినోత్సవ వేడుకలు నాగారం సెరినిటీ పాఠశాలలో కనుల పండువగా జరిగాయి.భారతదేశం మొదటి ప్రధాన మంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్14న.ప్రతి సంవత్సరం అందరూ వేడుకలు ఘనంగా జరుపుకుంటారు.స్వచ్ఛమైన చిన్నారుల మనసుల పండుగ అని భవిష్యత్తు భాగస్వాములుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి సోముల వసంత తెలిపారు.విద్యార్థులకు ఆటపాటలు నిర్వహించి బహుమతులను అందజేశారు.బాలల దినోత్సవం సందర్భంగా ఫూడ్ -ఫెస్ట్ నిర్వహించి అందరూ కలిసికట్టుగా భోం చేశారు.రెండు నుండి 5వ తరగతి వరకు విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నారం గ్రామంలో బాలల దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

పెద్ద ఎల్కిచర్ల అంగన్‌వాడి కేంద్రంలో బాలల దినోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

నెహ్రూ చిత్రపటానికి నివాళుర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సురంగల్ గ్రామంలోని విద్యార్థులకు ఐడికార్డులు, బూట్లు, టైలు అందజేస్తున్న నాయకులు

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

తలకొండపల్లి మండలంలో

తలకొండపల్లి నవంబర్14,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అలాగే ఉపాధి హామీ పనులను గుర్తించారు.అనంతరం చాచా నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎపివో కృష్ణ,ఉప సర్పంచ్ వరలక్ష్మి,రామాంజనేయులు,వార్డు సభ్యులు మల్యా నాయక్, రమేష్,నరసింహ,జ్యోతి సునిత ప్రధానోపాధ్యాయులు కొండల్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,అంగన్ వాడీ టీచర్ అనంతమ్మ ,విద్యా కమిటీ చైర్మన్ మల్లేష్, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 14,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూకు బాలల అంటె ఎంతో ఇష్టమని అందువల్లన ఆయన జన్మదినం రోజున బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమ్మరి భూపాలచారి, అంగన్‌వాడి కార్యకర్తలు శాంతమ్మ, సావిత్రి, సునిత, ఆయా పాఠశాలలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో

షాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త : విద్యార్థులు కష్టపడి పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పోతుగల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం షాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు పలు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా జవహర్‌లాల్ నె హ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వయం పరిపాలన కార్యక్రమం,పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులుఅందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు విద్యార్థి దశ నుంచే కష్టపడి బాగా చదివి, పట్టుదలతో క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మొయినాబాద్ మండలంలో

మొయినాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త : విద్యతోనే సమసమాజం నిర్మాణం జరుగుతుందని మొయినాబాద్ మండల బీజేపి ప్రధానకార్యదర్శి గుమ్మాల సీతారాంరెడ్డి అన్నారు, సోమవారం సురంగల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బీజేపి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవాన్ని నిర్వహించారు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడికార్డులు, బూట్లు, టై, బెల్ట్‌లను విద్యార్థులకు పంపిణి చేశారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జహీర్, పాఠశాల చైర్మెన్ సుజాత, టీచర్ రాధ, బీజేవైఎం మండల యువ మోర్చ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మొయినాబాద్ మండల గోరక్ష ప్రముఖ్ మేకల మల్లేష్, అవుసుల చేఖర్ చారి, ఈగ వినేయ్ రెడ్డి, బోర్ర సందీప్ కుమార్, భజరంగ్‌దళ్ గ్రామ ప్రముఖ్ దుర్గం పాండు యాదవ్, దుర్గం అంజి యాదవ్, నిర్దుల మహేష్ రెడ్డి, బండారి విజేయ్, ఎల్గని శ్రీనివాస్, అంగన్ వాడి టీచర్ లక్ష్మి, విజయ, అనిత, తధితరులు పాల్గొన్నారు,

షాద్‌నగర్‌లో

షాద్‌నగర్, నవంబర్ 14, (ప్రభాతవార్త) : చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాలలే పునాధిగా నిలుస్తాయని, ప్రతి విద్యార్థి ఉన్నతంగా స్థిరపడాలని ఢిల్లీ వరల్డ్ పాఠశాల డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్ అన్నారు. సోమవారం మాజీ ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఢిల్లీ వరల్డ్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్ హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఆటపాటలతో చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండాలని ప్రతి టీచర్ కోరుకుంటారని, చిన్నారులు భవిష్యత్తుకు పాఠశాలలోనే పునాధి పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్ మున్సిపాలిటీలో

కొత్తూర్, నవంబర్ 14, ప్రభాతవార్త : అంగన్‌వాడీ పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమమైన విద్యనందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. సోమవారం కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర ఇంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేటి బాలలే రేపటి పౌరులని గుర్తించిన మహానీయుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని అన్నారు. ఆయనకు పిల్లలంటే అమితమైన ప్రేమఅని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బ్యాగరి ప్రసన ్నలతయాదయ్య, టీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షులు శివకుమార్, లక్ష్మయ్య, ప్రవీణ్, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.

నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



బాలల దినోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

తనపై చేసిన ఆరోపణలు అవాస్తవం

-శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు
-అక్రమాలపై అధికారులకు ఫిర్యాదులు చేసినందుకే అభాండాలు..ఎంత వరకు సబబు..?
-సెలబ్రిటీలో వెంఛర్, రోడ్ల నిర్మాణాలు ఏర్పాటు
పార్కుల స్థలాలు కబ్జాలు బయట పెట్టిన : ఎంపిపి

శామీర్‌పేట, నవంబరు 14, ప్రభాతవార్త
అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేసినందుకే తనపై ఆరోపణలు చేశారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, అక్రమాలపై ప్రశ్నించటం తప్పా అని ఇదీ ఎంత వరకు సబబు అని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓ పత్రికలో చేసిన ఆరోపణలు తనను బాధించాయని అన్నారు. వెంఛర్లపై వసూల్‌కు పాల్పడుతున్నట్లు పేర్కొనటాన్ని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అక్రమ వెంఛర్‌పై, శామీర్‌పేట గ్రామానికి చెందిన కొందరిపై ఫిర్యాదు చేసినందుకే, ఇంటి నెంబర్లను రద్దు చేయించానన్న కక్షతో నిరాధారమైన ఆరోపణలు చేశారని, ఆ ఆరోపణలో వాస్తవం లేదని, విచారణకు దేనికైనా తాను సిద్ధమేనని ఎంపిపి స్పష్టం చేశారు. అయితే శామీర్‌పేట సమీపంలోని సిలబ్రిటీ క్లబ్ ఏరియాలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు, అక్రమంగ వెంచర్, రోడ్లను ఏర్పాటు చేశారని గతంలో చేసిన వెంచర్‌కు హూడా అనుమతులు కూడ లేవని, ఇంటి నెంబరు చూపి రిజిస్ట్రేన్లు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. సిలబ్రిటి క్లబ్ లోపల ఉన్న వెంఛర్‌లో గ్రామపంచాయతీ నుంచి అక్రమంగ ఇంటి నెంబర్లు ఇవ్వటం జరిగిందని, గ్రామపంచాయతీ నుంచి నిబంధనల ప్రకారం ఇవ్వలేదని, ఎలా ఇచ్చారని డిపిఓకు, ఎంపిఓకు ఫిర్యాదులు చేశామని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు తెలిపారు. దీంతో ఎలాంటి సమాచారం లేకుండా విచారణలు లేకుండానే గ్రామపంచాయతీ నుంచి కొత్తగా ఇచ్చిన ఇంటినెంబర్లను సెక్రటరీ రద్దు చేశారని ఆమె తెలిపారు. పార్కు స్థలాలు కూడ కబ్జాలు అవుతున్నట్లు, లేఅవుట్‌లో ఓ చోట పార్కు స్థలాలు ఉంటే మరో చోట పార్కు స్థలాలను చూపి వాటిని కబ్జా చేసి వాటిని ప్లాట్లను చూపటం, ప్రహరీగోడలు కూడ కూల్చటం, కొత్తగ నిర్మించి కబ్జాలు జరుగుతున్నట్లు ఆమె విమర్శించారు. దీనిలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు సంబంధం ఉందని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై అక్రమాలపై, అక్రమ లేఅవుట్లలో రోడ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్‌కు కూడ ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు స్పష్టం చేశారు.

టిఆర్ఎస్ నాయకులు కబ్జాకోరులు : హరివర్ధన్ రెడ్డి

చెంగిచర్లలో అక్రమ నిర్మాణ వివరాలు చూపిస్తున్న హరివర్ధన్ రెడ్డి

బోడుప్పల్, నవంబర్ 14 (ప్రభాతవార్త):
బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, భూ కబ్జాలు పెరిగిపోతున్నాయని టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆరోపించారు. బోడుప్పల్ కార్పోరేషన్ పరిధిలోని చెంగిచర్లసర్వే నెంబరు 57లోని బఫర్ జోన్‌లో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఆయన కుమారుడు పృథ్వీరెడ్డి సర్వే నెంబరు 59 లో స్థలంకొని చెరువు కట్టకు క్రింది భాగంలో సర్వే నెంబరు 57లోని బఫర్ జోన్‌లో పెద్ద అపార్ట్‌మెంట్ నిర్మాణం చేపట్టారని అన్నారు. చెరువు కట్ట వద్ద సుమారు 2.5 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. ఈ విషయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గత సంవత్సరం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారని, వారి ఫిర్యాదును అనుసరించి నోటీసులు జారీచేసిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్, కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, కొత్త ప్రభాకర్‌గౌడ్, కుర్రి మహేష్, కుర్రి శివశంకర్, హరి నాథ్‌రెడ్డి, కత్తి వెంకట్‌రెడ్డి, మేకల యాదగిరి, శ్రీరాంరెడ్డి, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైబుసుభానీ దర్గా గంధం ఉత్సవాలను జయప్రదం చేయాలి

గంధం ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న ముస్లీం సోదరులు

కొడంగల్,నవంబర్ 14ప్రభాతవార్త
ముస్లీం సోదరులు తమ ఆరాధ్య దైవంగా కొలిచే మైబు సుభానీ దర్గా గంధం ఉత్సవాలను జయప్రదం చేయాలని పట్టణ మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్ పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక జామె మసీదులో దర్గా గంధం ఉత్సవాల పోస్టర్‌ను మసీదు ఇమాం రషీద్‌సాబ్ చేతులమీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల 25న దర్గా గంధం ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.దర్గా గంధం ఉత్సవాల్లో భాగంగా 26న అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇందుకుగాను భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి గంధం ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఎండీ. సిరాజోద్దిన్,షేక్ ఆదిల్,సయ్యద్ ముజీబ్,ఆసీఫ్‌ఖాన్,హమీద్‌అలీ,మొహిద్,ఆదిల్,షేక్ రుమాన్,ఎండీ.జావిద్,మక్సూద్‌బిన్ అలీ,ఎస్ఎస్కె.సలీం,రహీం,అర్షద్‌అలీ ఖాద్రీ, ఇమ్రాన్‌పాష తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ ల్యాండ్ మార్క్ చేయమంటే బ్లాక్ మెయిలవుతుందా : డిప్యూటీ మేయర్

బోడుప్పల్, నవంబర్ 14 (ప్రభాతవార్త): ప్రభుత్వం ఇటీవల జారి చేసిన 118 జిఒను ఆపడం తమ అభిమతం కాదని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ నాయకుడు పప్పుల అంజిరెడ్డి అన్నారు. సోమవారం పర్వతాపూర్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంలో తాము డబ్బులకు ఆశపడి బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు ప్రచారంచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు స్వార్థంతో పట్టా స్థలంలో ఉన్న సత్యనారాయణ పురం కాలనీ పేరును సీలింగ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన జిఒలో చేర్పించడంతో సుమారు వెయ్యి ప్లాట్ల యజమానులు నష్టపోయే అవకాశంఉందన్నారు. తాము సర్వే నెంబరు 1ని సర్వే చేసి అందులో సీలింగ్ స్థలాన్ని డీమార్క్ చేయాలని మాత్రమే కోరుతున్నామని అన్నారు.సీలింగ్ స్థలాన్ని గుర్తించాలని కోరితే బ్లాక్ మెయిల్ చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి వరం : సంజీవరెడ్డి

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేస్తున్న సంజీవరెడ్డి

బోడుప్పల్, నవంబర్ 14 (ప్రభాతవార్త):
ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరమని మాజీ జడ్‌పిటిసి సభ్యులు,బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. చెంగిచెర్ల నివాసి దేవరాజుల కుమార స్వామికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దశరథ్‌రెడ్డి, వాగేటి బాలనర్సింహ్మారెడ్డి, ఉప్పరి విజయ్, కీర్తన్‌రెడ్డి, మోతె రాజు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు సామూహిక బోజనాలు

ఘట్‌కేసర్, నవంబర్ 14, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో సోమవారం అయ్యప్పస్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. కార్తీకమాసం సందర్భంగా నీటిసంఘం మాజీ చైర్మన్ కంట్లం శంకరప్ప ఆధ్వర్యంలో గ్రామంలోని అయ్యప్పస్వాములకు బోజనాలు (బిక్ష) ఏర్పాటు చేయగా ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి విచ్చేసి స్వాములకు బోజనాలు వడ్డించారు. అంతకుముందు ఆలయంలో భ్రమరాం బమల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ధర్మకర్తలు శంకరప్ప, చెన్నప్ప, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాములకు బోజనాలు వడ్డిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

పేద విద్యార్థి చదువుకు చేయూత

తలకొండపల్లి నవంబర్14,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీకి చెందిన నిరుపేద విద్యార్థి యశ్వంత్ గౌడ్ తండ్రి శ్రీనివాస్ రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విద్యార్థి యశ్వంత్ గౌడ్ బీఫార్మసీ మొదటి సంవత్సరంలో బ్రిలియంట్ కాలేజ్‌లో సీటు రావడంతో సర్పంచ్ రమేష్ యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన కార్యాలయంలో విద్యార్థికి 20వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులకు ఏలాంటి అవసరమున్న ఆర్థిక సహాయం చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ యాదవ్,యశ్వంత్,కౌసల్య,తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

విలేకరులతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్,నవంబర్ 14ప్రభాతవార్త
భూమి రిజిస్ట్రేషన్ నిమిత్తం సెల్ డీడ్ స్లాట్ బుక్ చేసుకొని రోజుల తరబడి గడుస్తున్నా రిజిస్ట్రేషన్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న బొంరాస్‌పేట్ మండల తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్యలు డిమాండ్ చేశారు.సోమవారం వారు కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడుతూ... బొంరాస్‌పేట్ మండలంలోని టేకులగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో తండ్రి ఇష్టపూర్వకంగా తన కుమారులకు సెల్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నా రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు.తక్షణమే ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు వెంకటేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

ఏసీ అగస్త్యకు ఘట్‌కేసర్ ఎంపిపి సన్మానం

అదనపు కలెక్టర్ అభిషేక్‌అగస్త్యను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, నవంబర్ 14, ప్రభాతవార్త:
మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట

మొక్కల పెంపకంపై శ్రద్ధ చూపండి : అనిత

మొక్కల పెంపకంను పరిశీలిస్తున్న ఎంపిటిసి అనితయాదయ్య

దోమ.నవంబర్ 14.ప్రభాతవార్త : ఉపాధి హామి పథకంలో చెపట్టుతున్న మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని దోమ యంపిటిసి బంగ్ల అనిత యాదయ్యగౌడ్ అన్నారు.సోమవారం దోమ మండల కేంద్రంలోని బాస్పల్లి రోడ్డుకు ఇరువైల చెట్ల పెంపకంను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీలలో పెంచిన మొక్కలను రోడ్డుకు ఇరువైల నాటించి,బాధ్యతగా పెంచాలని తెలిపారు.నాటిన మొక్కలకు తప్పని సరిగా ముళ్ళ కంప కంచెలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఉపాదిహామి పథకం కూలీలకు రావలసిన కూలీ డబ్బులు ఇచ్చేందుకు ఉపాధిహామి సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధిహామిసిబ్బంది,కూలీలు పాల్గొన్నారు.

మనోహర్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు

మనోహర్‌రెడ్డితో దాదాపూర్ గ్రామస్తులు

దోమ.నవంబర్ 14 ప్రభాతవార్త : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డిని దోమ మండలంలోని ఆయా గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మండలంలోని దాదాపూర్ గ్రామానికి చెందిన మాజి యంపిటిసి,పాఠశాలమాజి చైర్మెన్ రాములుతో పాటు గ్రామస్తులు,మహిళలు కలిశారు. బ్రాహ్మన్‌పల్లి గ్రామానికి చెందిన సుమారు 25 మంది పైగా తమ అబివృద్ధి కోసం మననోహర్‌రెడ్డిని కలిశారు.ఉట్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు గ్రామములో శివాజి విగ్రహం ఏర్పాటుకు సహాయం అందించాలని కోరుతూ మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

బాస్పల్లిలో సదర్ ఉత్సవాలు

దోమ నవంబర్ 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని బాస్పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో దున్నపోతులతో ఆటలతో,విన్యాసాలతో డోలు వాయిద్యాలతో ఉరేగింపు చేశారు.గ్రామములోని బస్తాందు దగ్గర సమావేశంనిర్వహించి పర్గి ఎమ్మెల్యే మహశ్‌రెడ్డి,పర్గి మాజి ఎమ్మెల్యే రాంమెహన్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు.అనంతరం అతిదులు జడ్‌పిటిసి నాగిరెడ్డి, బాస్‌పల్లి సర్పంచ్ పద్మశ్రీనివాస్,మాజి జడ్‌పిటిసి లక్ష్మయ్య,దోమసర్పంచ్ రాజిరెడ్డి,మాజి సర్పంచ్ అనంతయ్య, రాఘవెందర్‌రెడ్డి,బంగ్లయాదయ్య,కావటి శ్రీనివాస్‌ను గ్రామ యాదవ సంఘం నాయకులు సన్మానించారు.

బాధితులకు ఆర్థిక సాయం

చౌడపూర్ నవంబర్14,ప్రభాతవార్త : మండల పరిధిలోని వీరాపుర గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన చాకలి శేఖర్ గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని,కుటుంబీకులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కెఎస్‌ఆర్ ట్రస్ట్ వ్యవస్థపాకురాలు రాజేశ్వరమ్మ అందించారు.అనంతరం చౌడపూర్ గ్రామానికి చెందిన గంటల శాంతమ్మ క్యాన్సర్ రోగంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకొని ,సేవా కార్యక్రమాలే లక్ష్యంగా పనిచేస్తూ బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు 10వేల ఆర్థిక సాయాన్ని కెఎస్‌ఆర్ ట్రస్ట్ ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనపూర్ వెంకటయ్య గౌడ్,జిల్లా నాయకులు దన్యమొని శ్రీనివాస్,చాపలగుడెం సర్పంచ్ లక్ష్మణ్,శ్రీనివాస్,బిజెపి చౌడపూర్ మండల అధ్యక్షుడు బందయ్య,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,నరేష్,పలువురు పాల్గొన్నారు.

టిఆర్‌ఆర్ ఆధ్వర్యంలో : మండల పరిధిలోని వీరపురం గ్రామానికి చెందిన చాకలి శేఖర్ మరణించిన విషయం తెలుసుకొని పేద కుటుంబాలకు అండగా నేనున్నానంటూ టిఆర్‌ఆర్ ట్రస్ట్ ద్వారా మాజీ ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్ ద్వారా బాధితులకు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాములు,వీరాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యం ,మాజీ సర్పంచ్ అనంత్ రెడ్డి,దామోదర్ రెడ్డి, రాము, పలువురు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మేడ్చల్ నవంబర్14,ప్రభాతవార్త : సిఎం సహాయనిధి నిరుపేదలకు గొప్ప వరమని మేడ్చల్ మండల టిఆర్‌ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ అన్నారు.సోమవారం మేడ్చల్ మండలంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా దయానంద యాదవ్ మాట్లాడుతూ...పేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసి ముఖ్యమంత్రి సహాయనిధి ఒకవరమని కొనియాడారు.మేడ్చల్ మండలానికి చెంది జె.సుజాతకు రెండు లక్షలు,జి.నరేందర్‌కు 40వేల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రియతమ మంత్రి మల్లారెడ్డికి నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పివైస్ చైర్మన్ వెంకటేష్,మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్,మేడ్చల్ మండల వైస్ ఎంపిపి వెంకటేష్,టిఆర్‌ఎస్ నాయకులు సందీప్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

కరాటే పోటీల్లో సత్తాచాటిన కస్తూర్బ పాఠశాల విద్యార్థినిలు

కొడంగల్,నవంబర్ 14ప్రభాతవార్త

కరాటే పోటీల్లో కొడంగల్ పట్టణంలోని కస్తూర్బ పాఠశాల విద్యార్థినిలు సత్తా చాటినట్లు కరాటే మాస్టర్ కరీం తెలిపారు.భాగ్యనగరంలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన కరాటే బుడోకాన్ కరాటే పోటీల్లో విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబర్చారన్నారు.ఈ పోటీలకు శ్రీలంక,ఇరాన్,ఇరాఖ్, బంగ్లాదేశ్, ఉగండా,నేపాల్ తదితర దేశాల నుంచి సుమారు 3000 మంది విద్యార్థినిలు పాల్గొన్నట్లు తెలిపారు.వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో కొడంగల్ పట్టణంలోని కస్తూర్బగాంధీ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రత్యర్థులను మట్టి కరిపించి ఎల్లో బెల్ట్ విభాగంలో డి.అశ్వని స్పెరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు.అలాగే వైట్ అండ్ ఎల్లో బెల్ట్ కటాస్‌లో బీ-గ్రూపులో పాఠశాలకు చెందిన సంధ్యరాణీ గోల్డ్ మెడల్ సాధించగా బీ-గ్రూపులో కటాస్‌లో ఝాన్సీ గోల్డ్‌మెడల్,బ్లూ బెల్ట్‌లో కృష్ణవేణీ గోల్డ్ మెడల్ సాధించినట్లు కరాటే మాస్టర్ పేర్కొన్నారు.ఆరెంజ్ బెల్ట్‌లో సీ-గ్రూపులో విద్యార్థిని గాయత్రి గోల్డ్ మెడల్ సాధించగా నవీన ఆదర్శ పాఠశాలకు చెందిన కైఫోద్దిన్ వైట్‌బెల్ట్ విభాగంలో కటాస్ గ్రూపు-సీలో సిల్వర్ మెడల్ సాధించి తమ ప్రతిభను కనబర్చినట్లు తెలిపారు.పథకాలతో పట్టనానికి చేరుకున్న విద్యార్థినిలను పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి,నరేష్‌రాజ్‌లతో పాటు పట్టణ వాసులు విద్యార్థినిలను అభినందించారు.

పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినిలను అభినందిస్తున్న డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

యాదవుల ఐక్యతకు ప్రతీక సదర్ ఉత్సవాలు : డిసిసిబి చైర్మెన్

సదర్‌ఉత్సవాల్లో డిసిసిబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి

దోమ.నవంబర్ 14 ప్రభాతవార్త : ప్రభుత్వం అందిస్తున్న గొర్రెల పంపిణి పథకం ద్వారా యాదవులందరు అబివృద్ధి చెందాలని ఉమ్మడి రంగారెడ్డిజిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మండల పరిధిలోని గూడుర్ గ్రామములో యాదవ సంఘం సభ్యులు సదర్‌ఉత్సవాలు జరుపగా ముఖ్యఅతాదిగా హాజరైనారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని గ్రామాల్లో జరుగుతున్న సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.గతంలో సదర్ ఉత్సవాలు హైద్రాబాద్‌లో జరిగేవని ప్రస్తుతం మారుమూల గ్రామాల్లో సైతం జరగడం సంతోషకరమని తెలిపారు.యాదవ సంఘం సభ్యులు సదర్‌ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.యాదవులు జరుపుకునే కార్యక్రమాలకుతన వంతు సహాయం అందిస్తానని హామి ఇచ్చారు.ఈసందర్భంగా పోతులను డోలువాయిద్యాలతో గ్రామలోని వీదులగుండా ఆటలతో ఉరేగించారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం ఉపాధ్యక్షులు రాంచందర్‌యాదవ్,నార్మాక్స్ డైరెక్టర్ పిరంగి వెంకట్‌రామిరెడ్డి,యంపిటిసి రాంలాల్,మొగులయ్య,ఆగిరాల నరేందర్‌రెడ్డి,గంజి శ్రీనివాస్, సునంద బుగ్గన్న యాదవ్, రాముయాదవ్,గూడుర్ యాదవసంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ సంబరాలు

కొత్తూర్, నవంబర్ 14, ప్రభాతవార్త : బాలల దినోత్సవం సందర్భంగా కొత్తూర్ పురపాలిక పరిధిలోని తిమ్మాపూర్‌లో ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్ ప్రభుత్వ స్కూల్ చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేసి చిన్నారులకు తినిపించి చిన్నారులతో కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ.... నవంబర్ 14 వచ్చింది బాలలకు బోలెడు సందడి తెచ్చింది. ఈ రోజంటే పిల్లలకు పండుగ లాంటిది. నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా వేడుకలా జరుపుకుంటారు. బాలల దినోత్సవం అంటే భారత తొలి ప్రధాన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు ఆయన జన్మదినాన్ని చిల్డ్రన్స్ డేగా నిర్వహించుకుంటారు. ప్రపంచ దేశాలన్ని నవంబర్ 20న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత్‌లో మాత్రం 6రోజులు ముందుగానే నిర్వహించుకుంటారు. బాలల దినోత్సవం జరుపుకోవడానికి విశిష్టత ఉంది. చాచా నెహ్రూ పిల్లలను అమితంగా ఇష్టపడే భారత తొలి ప్రధాని. భారతదేశాన్ని స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి దేశ ప్రధానిగా పురోగమనం వైపు నడిపించడంలో ఆయన చూపించిన దార్శనికత, ఆయన ఉదాత్త భావాలు ప్రతి ఒక్కరికి మార్గనిర్దేశనం చేస్తాయి. పండిట్ నెహ్రూ పిల్లల పట్ల ఆయనకు ఉన్న అమితమైన ఇష్టం కారణంగా దేశానికి ప్రధానిగా ఉన్నప్పటికి ఎక్కడికి వెళ్లినా పిల్లలను ఆప్యాయంగా పలకరించే స్వభావం అయినది. వారిని దగ్గరకు తీసుకునే వారు. దీంతో పిల్లలంతా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచేవారు. ఆయనకు గులాబీ పువ్వులు అంటే ఎనలేని మక్కువ. దీంతో ఆయనకు గులాబీ పువ్వులను ఇచ్చి మరీ పిల్లలు ఆయన చుట్టూ చేరేవారు. నవంబర్ 14వ తేదిన చిల్డ్రన్స్ డేను జరుపుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్, నందిగామ మండలాల ఎంఈవో కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.బాలీశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.దామోదర్‌రెడ్డి, ఏ.కమలేష్, ఎం.చంద్రకళ, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, చింతకింది పాండు, సాయికిరణ్, అనిల్, పి.హరీష్, గురునాథ్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బాలల దినోత్సవం జరుపుకుంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రామలింగేశ్వర ఆలయంలో అభిషేకం చేస్తున్న చైర్‌పర్సన్

మేడ్చల్ నవంబర్14,ప్రభాతవార్త : మేడ్చల్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా చైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ...కార్తీక మాసం శివుడికి ఎంతో ప్రీతిపాత్రమైన మాసం అని కార్తీక మాసంలో వచ్చే సోమవారం భగవంతుడిని పూజించి దానధర్మాలు చేస్తే పాపాల నుంచి విముక్తి లభించడమే కాకుండా మోక్షం లభిస్తుందని అన్నారు.మేడ్చల్ ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని రామలింగేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు.

పత్తిపంటలను పరిశీలించి వ్యవసాయ అధికారులు

తలకొండపల్లి నవంబర్14,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన సిద్దాంతి కృష్ణమూర్తి పత్తి పంటను వ్యవసాయ అధికారులు పరిశీలించి కోత ప్రయోగం నిర్వహించారు.మీటర్ల పొడవు 10మీటర్ల వెడల్పులో పత్తి 3.75 కేజీలు రావడం జరిగినది దీని ద్వారా మొదటిసారి తీయవల్సిన నాలుగు క్వింటాల్స్ అంచనా వేయడం జరిగింది. ఈసందర్భంగా రైతులకు పంటలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజు,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాత్,రైతు కృష్ణమూర్తి,రైతుబంధు కో ఆర్డినేటర్ మల్లారెడ్డి,పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

నిందితుడికి 14 రోజుల రిమాండ్ పొడిగింపు

కొడంగల్,నవంబర్ 14ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లాలో కలకలం రేపిన బాలుడు రజాఖాన్ హత్య కేసులో నిందితునికి కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్‌ను పొడగించారు.గత నెల 29న అదృశ్యమైన 11 ఏళ్ళ బాలుడు రజాఖాన్ హత్య కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించి నిందితుడు అజయ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం పాఠకులకు విధితమే.14 రోజుల రిమాండ్ ముగిసిన అనంతరం సోమవారం ఉదయం కొడంగల్ ఎస్సై రవిగౌడ్ అద్వర్యంలో నిందితుడు అజయ్‌ను కొడంగల్ కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు.విచారించిన న్యాయమూర్తి ఈనెల 28వ తేది వరకు రిమాండ్‌ను పొడగించారు.కాగా నిందితుడు అజయ్‌పై హైద్రాబాద్‌లోని రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో దొంగతనం కేసు నమోదైంది.పాత నేరస్తుడు కావడంతో ఈ నేపథ్యంలో డబ్బులకు అలవాటు పడిన అజయ్ రజాఖాన్‌ను కిడ్నిప్ చేసి డబ్బులు డిమాండ్ చేయాలని పథకం వేశాడు.రజాఖాన్‌ను తన ఇంటికి తీసుకువెళ్ళి బంధించడంతో భయపడిన బాలుడు రజాఖాన్ అరవడంతో ఇనుప సుత్తితో బాలుని కణత, తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.చనిపోయిన బాలుడి మృతదేహాన్ని సూటుకేసులో పెట్టి పట్టణ శివారులోని గుంతలో పడేశాడు.అజయ్‌ను పోలీసులు విచారించగా హత్య కోణం వెలుగు చూసింది.కొడంగల్ పోలీసులు కేసును సమగ్రంగా విచారణ చేస్తున్నారు. నిందితుడు అజయ్‌ను పోలీసులు పరిగి జైలుకు తరలించారు.

నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

షాద్‌నగర్, నవంబర్ 14, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ సురేఖ ఆధ్వర్యంలో నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని షాద్‌నగర్ డిపో అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, 9491406852 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేయవచ్చునని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్

వికారాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త: విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులు, ఇతర పాఠకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుశీల్‌కుమార్‌గౌడ్ అన్నారు. 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని సోమవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పాఠకుల ఉపయోగార్థం గ్రంథాలయాలు ఎంతగానో అభివృద్ధి పరిచిందని అన్నారు. పాఠకులు గ్రంథాలయాలు వినియోగించుకొని లబ్ధి పొంది గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు గ్రంథాలయ వార్సోవాలు 14 నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీకి మాజీ అధ్యక్షులు విజయ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక మండలి సభ్యులు యాదయ్య, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు వెంకట్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్‌బాబు పాల్గొన్నారు.

పారదర్శకంగా విచారణ : డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి

శంకర్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త : దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ కళాశాలలో జరిగిన గొడవలో 16మంది విద్యార్థులను అరెస్టు చేసినట్లు శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇక్ఫాయ్ కళాశాల వద్ద సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మరో ఇద్దరు విద్యార్థులను అరెస్టు చేయాల్సి ఉందని, గొడవకు సంబంధించి రెండవ కేసు సైతం నమోదు చేసినట్లు వివరించారు. విచారణ పారదర్శకంగా చేపట్టినట్లు తెలిపారు. స్నేహితుల మధ్య తగాదాలు జరిగి కొట్టుకునేదాకా వెళ్లిందన్నారు. ఎలాంటి పుకార్లను, ఊహగాణాలకు తావివ్వరాదని సూచించారు. అందరూ విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. ఆయనతో పాటు చేవెళ్ల ఏసీపీ రవీందర్‌రెడ్డి, శంకర్‌పల్లి సీఐ మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

చలనచిత్ర సెన్సార్ బోర్డు సభ్యుడికి ఘన సన్మానం

చలనచిత్ర సెన్సార్ బోర్డు సభ్యుడిని సన్మానిస్తున్న బాల్య మిత్రులు

కొడంగల్,నవంబర్ 14ప్రభాతవార్త

భారత ప్రభుత్వంచేత చలనచిత్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా నియమితుడైన చక్రవర్తి వేణుగోపాల్‌రావును బాల్య మిత్రులు ఘనంగా సన్మానించారు. సోమవారం కొడంగల్‌కు విచ్చేసిన వేణుగోపాల్‌రావును బాల్య మిత్రులు రాధేశ్యమ్ డాగ,అచ్యుతారెడ్డి,ముత్యప్ప,భీమాశంకర్,వెంకట్‌రెడ్డి తదితరులు శాలువా,పూలమాలలతో సన్మానించారు.కాగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్థిరపడిన కేంద్ర చలనచిత్ర సెన్సార్‌బోర్డు సభ్యుడు చక్రవర్తి వేణుగోపాల్‌రావు ప్రాథమిక,హైస్కూల్,ఇంటర్ విద్యను కొడంగల్ పట్టణంలోనే అభ్యసించాడు.ఆయన తండ్రి చక్రవర్తి మధుసుదన్‌రావు కొడంగల్ హైస్కూల్ గణితం ఉపాద్యాయుడిగా అనేక సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు. అనంతరం గెజిటెడ్ హెడ్మాస్టర్‌గా రిటైర్డ్ అయ్యారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట్,నవంబర్14,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండలం సూర్యనాయక్‌తాండ గ్రామపంచాయతీ పరిధిలో నూతన సీసీ రోడ్డు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ హేమీబాయి సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందన్నారు.బిఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని,బీటీ రోడ్డు నుండి పల్లెప్రగతివనం వరకు 2 లక్షల రూపాయాలతో నిర్మించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి సుదర్శన్‌రెడ్డి,పార్టీ నాయకులు దేశ్యనాయక్,ఎంపిటీసి లక్ష్మిబాయి,సర్పంచ్ స్వాతి,హన్మంతునాయక్, హీరూనాయక్, శ్రీనునాయక్, వినోద్‌నాయక్,శంకర్‌నాయక్, తాండప్రజలు పాల్గొన్నారు.

పరిగి బస్సు డిపోలో ఉచిత వైద్య శిబిరం

పరిగి నవంబర్14,ప్రభాతవార్త : ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అపూర్వ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో టిఎస్‌ఆర్‌టిసి పరిగి డోపోలో ప్రయాణికులకు,సిబ్బందికి ఉచిత షుగర్ పరీక్ష క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంప్‌లో సుమారు 200మందికి షుగర్ పరీక్ష ఉచితంగా చేశారు.ఈ సందర్భంగా వైద్యులు ప్రయాణికులకు షుగర్ వ్యాధి యొక్క లక్షణాలు,ఎలా నివారించాలి, ఆహారపు అలవాట్లు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ క్యాంపులో ఆర్టిసీ పరిగి డిపో మేనేజర్ పవిత్ర,కార్గో ఇంచార్జీ విశ్వనాథ్,అపూర్వ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అంబా ప్రసాద్,డాక్టర్ అనూష,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

చాచా నెహ్రూకు ఘన నివాళి

బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో సీఎచ్ వెంకట్‌రత్నం

బాలల దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయుల దృశ్యం

బాలల దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కోట్‌పల్లి మండలంలో

కోట్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త : బాలలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఎచ్,వెంకటరత్నం అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా అయన మాట్లాడారు.బాలలు తమ జీవితానికి ఉన్నత లక్ష్యాలు నిర్ధారించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు, నేటి బాలలు మహనీయుల జీవిత విశేషాలు చదివి తమ జీవితాలకు అ వదించుకోవాలన్నారు. ఉన్నత శిఖరాలు లక్ష్యాలు నిర్ధారించుకొని వాటిని అందుకునేలా ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణుగోపాల్ రామచంద్రయ్య అనిత రాజశేఖర్ విజయ ఫరూక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

తాండూర్‌లో

తాండూరు టౌన్ నవంబర్14,ప్రభాతవార్త : తాండూరు పట్టణ పరిధిలోని కరన్‌కోట్‌లోని ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్ నిర్మాతలని పేర్కొన్నారు.మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు అమ్మీమోద్దీన్ మాట్లాడుతూ..పిల్లలలో దాగివున్న ప్రతిభను వెలికితీసి చక్కని చదువులు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ దుర్గప్ప,వైస్ చైర్మన్ శశికళ,ఉపాధ్యాయులు రాంచందర్, శ్రీలత,శ్రీవాణి,నర్మదా,భారతి,అరుణ,మేరాజబేగం,రమాదేవి,శివశంకర్,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్ మండలంలో

బొంరాస్‌పేట్,నవంబర్14,ప్రభాతవార్త : భారతదేశ మొదటి ప్రధానమంత్రి చాచా నేహ్రూ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదిన బాలల దినోత్సవంను బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా అయన చిత్రపటంకు పూమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లలంటే చాచా నేహ్రూకి చాలా ఇష్టం అందుకోసమే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారని ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్ అన్నారు.నేటి బాల బాలికలే రేపటి భారతదేశ నిర్మాతలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మారావు,నిలకంఠం,శ్రీనివాస్, రాఘవేందర్ యాదవ్,అంగన్‌వాడి టీచర్స్ పాల్గొన్నారు.

కొడంగల్ మండలంలో

కొడంగల్,నవంబర్ 14ప్రభాతవార్త : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడంగల్